# యూనిఫామనే యూనివర్సల్ జబ్బు

ప్రతి స్కూలుకి  ఇక యూనిఫాం ఉంటుంది.

పసిమనసుల్లో  గొప్ప బీదా, ఖరీదైన బట్టలు, చవక  బారుగుడ్డలు అనేబేధాభిప్రాయాలూ  కలక్కుండా , వాళ్ళలోసమాభావాన్ని పెంపొందించటానకి యూనిఫామనేది  పెట్టబడింది.

సిద్ధాంతం  చాలా గొప్పది . ఆ మాటకొస్తే  సిద్ధాంతాలన్నీ  గోప్పవే. వాటిని ఆచరణలో  పెట్టేవారివల్లే  అవకతవకలు  జరుగుతుంటాయ్. సిద్ధాంతాలని  విస్మరించడం ఎంత తప్పో, గుడ్డిగా  అమలుపర్చటం  గూడా అంతే తప్పు. మనిషి  మనుగడకంటే  ఏ సిద్ధాంతమూ గొప్పది కాదు.

చిట్టిపొట్టి  చదివే స్కూలుక్కూడా  యూనిఫాముంది.

ఎర్రటి నిక్కరు, తెల్లటి చొక్కా , ఎర్రటి  నెక్‌టై, బ్లాక్ షూస్ విత్ వైట్ సాక్సు – బెల్టు స్కూలు  బ్యాడ్జి  ( అవి  స్కూల్లోనే విధిగా  కొని తీరాలి ) కూడా వున్నాయ్.

ఆడపిల్లలిగ్గూడా  ఇవే రంగు దస్తులు.

పిల్లలందరూ  విధిగా ప్రతిరోజూ  యనూఫాంలోనే రావాలి.  బెల్టు, బూట్లు , సాక్సు ఏవి లేకపోయినా  టీచర్లు  సహించరు.  బయటికి  పంపేస్తారు.  ఇది వాళ్ళ  తప్పు కాదు. అలా  అన్చెప్పి  సీతారత్నం  ఆర్డర్సు జారీ చేసింది.

సీతారత్నానికిటువంటివి  మహా పట్టింపు.టీచర్లు పాఠాలు  సరిగ్గా  చెప్పలంట లేదని గాని,  వాళ్లు క్లాసులెగ్గొట్టి  కబుర్లు  చెప్పుకుంటున్నారని  గాని తెల్సినా  క్షమిస్తుందేమోగాని, ఏపిల్ల వెధవైనా  మామూలు బట్టల్లో  స్కూలుకొచ్చాచని తెలిస్తే  క్షమించే  ప్రసక్తే లేదంటుంది.            చిట్టికారోజు యూనిఫాం లేదు. వాళ్ళమ్మ వున్న రెండు జతలు లాండ్రీకేసి పంపించింది.  ఒకర్రోజులో  తెస్తానన్నవాడు.  వర్షాల వల్ల  కాబోలు మూఢ్రోజులైనా అంతులేడు.

నిజానికి  చిట్టికి  రెండ్రోజుల్నించి ఆరోగ్యం  గూడా సరిగాలేదు.  జలుబు, దగ్గ , వొళ్ళు  నులివెచ్చన , హాయిగా  పడుకోవాలనివుంది.  కాని  వాళ్ళమ్మ బలవంతంగా స్కూలుకి నెట్టింది.

చిట్టి సహజంగా  ధర్యవంతుడేఅయాన  ఆ రోజు కారణంమేమిటో గాని  కాస్త

భయంగానే వుంది . పొట్టి యూనిఫాంలో పక్కనే నడుస్తున్నాడు.

" వొరే పొట్టి – యూనిఫాం లేదని టీచరు కొడుతుందంటావా ? " అడిగాడు చిట్టి.

మిత్రుడిమాటలోవ్యక్త మౌతున్న భయాన్ని బేలతనాన్ని చూసి పొట్టి ఆశ్చర్యపడ్డాడు. అతడి దృష్టిలో చిట్టి పెద్ద హీరో. ఎన్నో సందర్భల్లో తన బుద్ధి బలాన్ని చాతుర్యాన్ని వుపయోగించి ఎన్నో విపత్కర పరిస్థితుల్లోంచి బయటపడేసిన అతడు అలా పిరికితనం ప్రదర్శించటం చూసి అవాక్కయేడు కాస్సేపు.

" యూనిఫాం లాండ్రీకేసానని చెప్పరా – భయమెందుకు ? " అన్నాడు పొట్టి కాస్త ధైర్యం ఇస్తున్నట్లుగా.

" ఏమో – నాకేవిటో లావుందిరా " అన్నాడు దిగులుగా, అనరోగ్యంగా.

పొట్టికి చలా భాదగా వుంది. అతడికోసం తనూ ఏదో ఒకటి చెయ్యాలన్న తపన – కాని ఏం చెయ్యాలో తెలీటంలేదు.

" జొరంగాగూడా వుందని చెప్పరా – టీచరు ఇంకేం అన్దు "

చిట్టికామాట నచ్చింది. కాస్త భయాన్ని తగ్గించింది.

ఇద్దరూ క్లాసులోకెళ్ళారు. కాస్సేపటికి పతద్మావతీ టీచరు రానే వచ్చింది.

క్లాసంతా నిశ్శబ్దంగా వుంది. పుస్తకం తెరవబోతూ క్లాసంతా కలయచూసింది. మామూలు దుస్తుల్లో వున్న చిట్టి కనిపించేడు.

వెంటనే అరిచింది " ఏయ్ లేచి నిలబడు " చిట్టి భయంగా లేచి నిల్చున్నాడు

" యూనిఫాం లేకుండా స్కూలుకి రావద్దని చెప్పలేదూ ? " అంది కోపంగా.

" అమ్మ లాండ్రీకేసింది మేడమ్ " అన్నాడు చిట్టి మెల్లిగా.

" అయితే వెళ్ళి తెమ్మంటావా ? "

చిట్టి మాట్లాడకుండా అలాగే నిల్చుని సూటిగా చూడసాగేడు ఆవిడవైపు.

" ఏవిటలా చూస్తావ్ – ఎన్నిసార్లని చెప్పాలి – వెళ్లు వెళ్ళి బయట నిలబడు " అంది అక్కసుగా ఆరోజు కాలముపని లెక్క అడగటము, ఆంజనేయపురం ట్రిప్పుకి డబ్బులియ్యకపోవటం మొదలైన సంగతులన్ని ఆవిడ బుర్రలో వున్నాయ్ ఆ మాట అంటున్నప్పుడు.

చిట్టి తప్పదన్నట్లు కదిలేడు. అంతలో పొట్టి చివుక్కున లేచి – " టీచర్ వాడిక జొరంగా వుంది " అన్నాడు. – ఆ మాట ఆవిడ నిర్ణయాన్ని మారుస్తుందన్న ఆశతో.

" ఏం ఫర్వాలా – కాసేపు నిల్చుంటే అన్ని రోగాలు సర్దుకుంటాయ్ " అంది.

చిట్టి ఇక తప్పదన్నట్లు వెళ్ళి వరండాలో నిలబడ్డాడు. ఎర్రటి ఎండచేత అక్కడ పండునిప్పులు పరచినట్లుగా వుంది. చిట్టికి తలంతా భారంగా, కళ్ళు మంటగా , వొళ్ళు వెచ్చగా –అతడికి ఆ క్షణంలో నీడపట్టు, అమ్మవొడి చల్లటినీళ్ళు పటంలో దేవుడూ గుర్తుకొచ్చారు.

లోపల్నించి మిత్రుడ్ని శ్రద్ధగాగమనిస్తున్న పొట్టికి దు:ఖం పొర్లుకొస్తోంది. అతడి కోసం తానేదైనా చెయ్యాలని , ఇలా నీడపట్టున హాయిగా కూర్చోటం సరికాదని పదే పదే అనిపిస్తోంది. కాని ఏం చెయ్యాలో తెలీని అయోమయంలో వలవలా ఏడ్వటం ప్రారంభించేడు.

" ఏయ్ – లేచి నిల్చో – ఎందుకేడుస్తున్నావ్ – ఓహో అతగాడు బయట నిల్చున్నాడనా – పాపం పోనీ నువ్వూ కాస్సేపు అక్కడనిల్చుంటావా ? "

పొట్టికి అప్పటికిగాని అర్ధం కాలేదు – తన కర్తవ్యం ఏవిటో, మరుక్షణంలో వరండాలో , ఎర్రటి ఎండలో, చిట్టి ప్రక్కనే వున్నాడు పొట్టి నవ్వుతూ !

-------- అయ్యిపోయింది --------